# చెవులు ముయ్-చెవులు ముయ్

చిట్టిబాబు, సుధాకర్ కలసి హోటల్లో టిఫిన్ చేసిన వైనం గమనించారుకదా! మీక్కూడా ఆ హోటల్‌లో తినాలనిపిస్తే లెటరు రాస్తే అడ్రస్ పంపిస్తానేను. ఓ.కే. ప్రస్తుతం టిఫిన్ చేసి టీ త్రాగిన ఆ మిత్రద్వయం గురించి కాస్త పట్టించుకోవాలి. ఎందుకంటే వాళ్ళేమయిపోయారో తెలుసు కోవాలి కదా! మరి పదండి వారి వెనుకే.

"ఆ కాగితంలో ఏమున్నదో త్వరగా చూడరా వాకసలే టెన్షను" కంగారు పడ్డాడు చిట్టిబాబు.

"వద్దురా బాబూ! వెనుకనుండి మళ్ళీ వచ్చినా రాగలదు" అంటూ గబగబా నడచుకుంటూ వెళ్ళి ఓ పార్కులో కూలబడ్డారు.

"ఆయసంగా వుందా?"

"ఆ వెధవ పెట్టిన తిండికి మళ్ళీ ఆయసం ఒకటా? దిక్కుమాలిన హోటల్లో దిక్కుమాలిన సర్వరు, దిక్కుమాలిన తిండి. నా జన్మలో ఇంత దిక్కుమాలిన తిండి తినలేదు అంటూ సుధాకర్ మెల్లగా కాగితం విప్పాడు.

"ఈ లెటరు చదివిన మీరు వాంతి చేసు కోవడం తప్పదని దూరంగా వెళ్ళి చదువుకోమన్నాను. మా తమ్ముడు నేను పందెం వేసుకుని మా హోటల్‌కు వచ్చేవారిలో ఎవరినైనా వెర్రి వాజమ్మలను చేసి తెలివి తక్కువ దద్దమ్మలను చేసి, పిచ్చి పుల్లయ్యలను చేసి దౌర్జన్యంగా మీకు మనుషులు చూసి తినలేని ఆహార పదార్థులను తినిపించాలనుకున్నాం. మీకు తినిపించిన కట్‌లెట్ కుళ్ళిపోయినా ఆలుగడ్డల్ని, పురుగులు పట్టిన శనగపిండిని బాగా రుబ్బించి, మురికి కంపు కొట్టే నేతిలో వేయించాం. ఇక టీ అంటారా? వంట గదిలో వుంటే మాసిన బట్టల్ని నానబెట్టి వాటిని పిండి వేడిచేసి చక్కెర కలిపి మీ చేత త్రాగించామన్న మాట మీరు వాటిని స్వీకరించినందుకు థాంక్స్."

సుధాకర్ చదివి భళ్ళున వాంతి చేసుకున్నాడు. చిట్టిబాబు ఆశ్చర్యంగా సుధాకర్ చేతిలోని కాగితాన్ని లాక్కోబోయాడు. సుధాకర్ చటుక్కున కాగితాన్ని చింపేశాడు.

"ఏమయిందిరా బాబూ!" చిట్టిబాబు అడుగుతుండగానే మళ్ళీ భళ్ళున వాంతి చేసుకున్నాడు సుధాకర్. చిట్టిబాబు కంగారు పడ్డాడు. ఏం చేయాలో అర్థం కాలేదు. అంతలో దూరంగా చెట్టు క్రింద భార్యతో కూర్చుని చూస్తున్న పెద్ద మనిషి పరుగు పరుగున వస్తూ "కళ్ళు ముయ్! కళ్ళు ముయ్!... ఛీ, చెవులు ముయ్ చెవులు ముయ్." అన్నాడు కంగారుగా. చిట్టిబాబు ఆ పెద్ద మనిషిని లటుక్కున పట్టుకుని రెండు చెవులు చటుక్కున మూశాడు.

"ఛీ... ఛీ. నావికావు. అతనివి" అంటూ తానే సుధాకర్ చెవులు మూశాడు. వాంతు లవుతుంటే చెవులు మూయాలి కాబోలు అనుకున్నాడు చిట్టిబాబు.

"ఏమిటలా చూస్తావ్! వాంతులవుతుంటే కళ్ళు మూయాలని ఛీ... ఛీ చెవులు మూయాలని తెలియదా?" విసుక్కున్నాడు పెద్ద మనిషి.

సుధాకర్‌కు తెలిసిన వారు కాబోలు అనుకున్నాడు చిట్టిబాబు.

"అలా దిష్టిబొమ్మలా చూస్తావే! త్వరగా వెళ్ళి సోడా తీసుకునిరా. కళ్ళు తిరుగుతాయేమో!" అంటుండగా సుధాకర్ మళ్ళీ వాంతి చేసుకున్నాడు.

చిట్టిబాబు పరుగెత్తుకెళ్ళి సోడా తీసుకొచ్చి సుధాకర్ చేత త్రాగించాడు.

"నాక్కూడా ఒకటి తీసుకురాకూడదూ!" అన్నాడు పెద్దమనిషి.

"మీ కెందుకు? మీరు బాగానే వున్నారు కదా!"

"ఇప్పటి వరకు బాగానే వున్నాను. నా క్కూడా వాంతి అయితే!" అంటుండగా సోడాలవాడు వచ్చి సోడా కొట్టి అందించాడు.

ఆయన రెండు గుక్కల్లో త్రాగి "ఈ సోడాలో గ్యాస్ అసలే లేదు" అన్నాడు.

"పర్లేదండి! మీ వయసు అయిపోయి, నోరు బండ మారి గ్యాస్ వున్నది లేనిదీ తెలియడం లేదు. ఇలాంటి కుర్రాళ్ళు తాగితే రేపటి వరకు తేన్చుకుంటారు తెలుసా!" కోపంగా అన్నాడు.

"సరిసరి ఇక దయచేయండి" డబ్బులిచ్చి అన్నాడు చిట్టిబాబు.

"నువ్వు కూడా ఒకటి తాగు" అన్నాడు పెద్ద మనిషి చిట్టిబాబు. సోడాలవాడు అడగకుండానే కొట్టి అందించాడు.

సుధాకర్! ఏమయిందిరా! భయం భయంగా అడిగాడు చిట్టిబాబు సోడా త్రాగి సుధాకర్ నీరసంగా చూస్తున్నాడు.

"మీరిద్దరు స్నేహితులా?" అడిగాడా పెద్ద మనిషి.

"అవును" అన్నాడు చిట్టిబాబు.



"ఓరి పిచ్చి మొహమా! ఆ మాత్రం అర్థం చేసుకోలేవా? నెల తప్పింది. ఒకసారి హాస్పటల్ కు తీసుకెళ్ళు" ఆ పెద్దమనిషి ముసిముసి నవ్వులు నవ్వుతూ చెప్పాడాయన.

చిట్టిబాబు ఉలిక్కిపడి "అతనికింకా పెళ్ళి కాలేదండీ!" అన్నాడు కంగారుగా.

"నీ కంగారు కాలదోషం పట్టా! పెళ్లికి కడుపుకు సంబంధం ఏమిటి? ఆ కడుపు నువ్వే చేశావని నా అనుమానం. నా అనుమానం తప్పు కావటానికి వీల్లేదు" చిద్విలాసంగా నవ్వాడా పెద్దమనిషి.

సుధాకర్ కడుపులో ఆత్రం కాస్త తగ్గినట్లనిపించింది సోడా తాగిన తరువాత.

"వీడు మగాడండి" చిరాగ్గా విసుక్కున్నాడు చిట్టిబాబు.

"అయితే కడుపు రాదా ఏమిటి? కడుపు వచ్చినా, కక్కు వచ్చినా ఆగదు. బయట అల్లరి కాకుండా త్వరగా పెళ్ళి చేసుకోండి. పెత్తనం నాకిస్తే నేనే చేస్తాను" హుందాగా నవ్వాడాయన.

చిట్టిబాబు జుట్టు పీక్కుని, ఆ పెద్ద మనిషిని పట్టుకుని కుదిపి "ఈ లోకంలోనే వున్నారా? పట్ట పగలే మందుకొట్టి వచ్చినట్లున్నారే! మగాడికి కడుపు ఎక్కడైనా విన్నారా" అన్నాడు.

"ఆ ఎందుకు వినలేదు! ఆ. అవునవును ఇతను మగాడు కదా! ఇంతవరకు ఆడదనుకున్నాను సుమా! అచ్చం మగవేషం వేసుకున్న ఆడది అనుకున్నాను. ఫేషన్ మారి పోయిందనుకున్నాను. ఏమి అనుకోకు నాయనా! మా ఇంటావిడ వాంతులు చేసుకుంటుంటే హాస్పటల్ కు తీసుకెళ్ళాను. వాళ్ళు కడుపు అన్నారు. చాలా కాలం తరువాత పిల్లలు పుట్టబోతున్నారనే సంబరం నన్ను నిలవనీయడంలేదు. ఆ సంతోషంలో ఎవరైనా వాంతులు చేసుకుంటుంటే కడుపే అనుకుంటున్నాను" సిగ్గుపడుతూ దూరంగా వున్న భార్యవైపు పరుగు తీశాడు.

"ఆ కాగితంలో ఏమున్నదిరా సుధాకర్" గడ్డం పట్టుకుని బతిమాలాడు.

"వద్దులే నువ్వు కూడా వాంతి చేసుకుంటావ్!"

ఏం చేసుకోను చెప్పరా బాబూ! అసలే నేను టెన్షన్ భరించలేను"

సుధాకర్ అంతా వివరించాడు.

చిట్టిబాబు కెవ్వున అరచి స్తంభం దగ్గిరకు పరుగెత్తాడు. సుధాకర్ కంగారుగా అతన్ని అనుసరించాడు.

చిట్టిబాబు నోట్లో వేలువేసుకుని వాంతి చేసుకోవాలని ప్రయత్నిస్తుంటే సుధాకర్ వారిస్తున్నాడు. ఎంత ప్రయత్నించినా వాంతి కాలేదు కానీ, కళ్ళ వెంట నీళ్ళు వచ్చాయి. అంతకు ముందు పెద్దమనిషి పరుగు పరుగున వచ్చాడు.

"ఏం బాబూ! నీక్కూడా వాంతులవుతున్నాయా? నీక్కూడా నెల తప్పి వుంటుంది" వస్తూనే సంతోషం వెలిబుచ్చాడు.

"నెల కాదు, నిన్ను చూసి గతి తప్పింది" పళ్ళు పటపట లాడించాడు.

ఆయన అవేమి పటించుకోలేదు. "వాంతి రాకపోయినా నోట్లో వేలు పెట్టుకుని వాంతి చేసుకుంటే అది నెల తప్పడం కాదు" పెద్దల తరఫోగా

**మహర్షి**

చెప్పాడు.

అంతలో వాళ్ళావిడ వచ్చి "అందరూ మీకు నీళ్ళు పోసుకున్నట్లు కనబడతారా ఏమిటి ఖర్మ! వీళ్ళు మగాళ్ళు మగాళ్ళు నీళ్ళు పోసుకోవడం ఏమిటి?" అన్నది బుగ్గలు నొక్కుకుంటు.

"తల్లీ! మీరు నీళ్ళు పోసుకుని మా ప్రాణాలు ఆయన చేత తీయిస్తున్నారు" వాంతి అవక అవస్థపడి నీరసంగా అన్నాడు చిట్టిబాబు.

ఛీ... పాడు. ఈయన మీక్కూడా చెప్పారా?" సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ భర్తను బరబరా ఈడ్చుకుపోయింది.

"చాల్లే నీ వాంతుల గోల. ఇక బయలుదేరు" సుధాకర్ అంటుండగా సోడాల వాడు పరుగు పరుగున వచ్చి "సార్! సోడా యివ్వనా వాంతులు రావు" అంటూ ఒక్క సోడా కొట్టి చిట్టి బాబుకు అందించి మరొకటి సుధాకర్ కి అందిస్తుంటే "నాకెందుకు?" అన్నాడతను.

"అదేంటిసార్! మీకు వాంతులవుతుంటే ఆయన తాగలేదా!"

"బాబూ! నాక్కూడా ఒకటి" అంటూ ఆ పెద్ద మనిషి పరుగెత్తుకువస్తుంటే ఆయన భార్య పంచె పట్టుకుని లాక్కు వెళ్ళింది.

"వీడెవడ్రా బాబూ! మన ప్రాణాలు వేపుకు తింటున్నాడు"

"మీకు తెల్వదా సార్! ఆయన గారి పెళ్ళాం నీళ్ళు పోసుకున్నదట. ముసలాడిని నాకు పిల్లలు పుడుతున్నారు చూశారా నా పవరు అని పొద్దుట నుండి చెట్టుకు, పుట్టకు చెప్పి గంతులేస్తున్నాడు" అన్నాడు సోడాలవాడు.

"అవునా?" అన్నాడు చిట్టిబాబు ఆశ్చర్యంగా.

ఆవిడ ఈయన వల్లే నీళ్ళు పోసుకున్నదా అని నాకు అనుమానం" "నీకెందుకనుమానం."

"మొరిగే కుక్క కరవదని అంటారు కదా!" అన్నాడు సోడాలవాడు.

చిట్టిబాబు దభీమని క్రిందపడిపోయాడు.


## సిద్ధ రక్ష రేకు

మీరు బాధల్లో వున్నారా? ఎందుకు? మా ఆశ్రమం నుంచి ఒక రక్షరేకును తీసుకోండి. మీ పేరు మీద శుభసమయంలో తయారుచేయబడుతుంది రక్షరేకు. ఈ రక్షరేకు ధరించినవో మీకు ఉద్యోగం లభిస్తుంది. పరీక్షల్లో ఉత్తీర్ణులు కాగలరు. కోర్టు కేసుల్లో విజయం, వ్యాపారంలో లాభం, లాటరీలో విజయం, పిల్లలు లేని వారికి సంతానం, ప్రేమించిన వారికి చేరువ కావడం, జరుగుతాయి. మీరు చేసే అన్ని పనుల్లోనూ విజయం సిద్ధిస్తుంది. ఒకసారి చూడండి.

సాధారణ రక్షరేకు— 51 రూ. ప్రత్యేక శక్తిగల రక్షరేకు— 101 రూ.
మరింత ప్రత్యేకత గల రక్షరేకు— 151 రూ.
15 రోజుల్లోగా ఆర్డర్ పంపేవారికి వెండి రింగు ఉచితం.

AMBICA ASHRAM (M 92) P.O. LAL BIGHA (GAYA)

### తెల్లమచ్చలు

తెల్లమచ్చలు 30 గంటల్లో మాయమయిపోతాయి. చర్మం రంగులోకి వచ్చేస్తాయి. మొదటి 7 రోజులకు మందు ఉచితం.

VAIDYAM. K. MATHUR (MKW 92 M)
P.O. KATRI SARAI GAYA

### తెల్ల వెంట్రుకలు

వెంట్రుకలు తెల్లబడడం ఆయుర్వేద వైద్యం ద్వారా నివారించవచ్చు. తెల్లబడిన వెంట్రుకలు నల్లబడతాయి. జుట్టు రాలిపోవడం నివారించబడుతుంది. వెంటనే ఉత్తరం రాయండి. ఒక ఫియాల్ 25 రూ. 3 ఫియాల్స్ 70 రూ.

VAIDYAM. K. MATHUR P.O. KATRI SARAI GAYA